

బాల కార్మికులను చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగిస్తున్న ఏహెచ్‌టీయూ సిబ్బంది

## చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు బాలకార్మికుల అప్పగింత

కృష్ణకాలనీ, అక్టోబర్ 4 : ఇద్దరు బాల కార్మికులను బుధవారం పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారు. ఎస్పీ పుల్లా కరుణాకర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ పులి వెంకట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏహెచ్‌టీయూ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు బాల కార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారు. వెంటనే స్పందించిన వారు సీడబ్ల్యూసీ ముందు ప్రవేశపెట్టి, కౌన్సెలింగ్ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

# ఎన్నికలకు సన్నద్ధం..!

- ఓటరు తుది జాబితా రెడీ
- నోటీసు బోర్డులో డిస్‌ప్లే చేసిన ఆర్డీవో
- రాజకీయ పార్టీల బాధ్యులకు లిస్టు అందజేత
- జయశంకర్ జిల్లాలో 447 పోలింగ్ కేంద్రాలు... 3,66,689 మంది ఓటర్లు
- జిల్లాలో పెరిగిన ఓటర్లు 7,566 మంది
- పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు షురూ
- పర్యవేక్షిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 447 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఆగస్టు 21న ముసాయిదా ఓటరు జాబితా వెలువడగా అధికారులు నూతన ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో అధికారులు, బీఎల్‌వోలు ఓటర్ల చేర్పులు, మార్పులు చేసిన అనంతరం బుధవారం తుది ఓటరు జాబితా విడుదల చేశారు. ఆర్డీవో కే రమాదేవి బుధవారం తుది ఓటరు జాబితాను నోటీస్ బోర్డులో డిస్‌ప్లే చేసి ఆయా పోలింగ్ కేంద్రాల బీఎల్‌వోలకు అప్పగించారు. రాజకీయ పార్టీల బాధ్యులతో సమావేశం నిర్వహించి తుది జాబితాను వారికి అందజేశారు. జిల్లాలో 447 పోలింగ్ కేంద్రాలు ఉండగా 3,66,689 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,81,845 మంది పురుషులు,1,84,828 మంది మహిళలు ఉన్నారు. తుది ఓటరు జాబితాను పరిశీలిస్తే 7,566 మంది ఓటర్లు పెరిగారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 317 పోలింగ్ కేంద్రాలు ఉండగా జిల్లాలోని మంథని నియోజకవర్గానికి చెందిన 5 మండలాల్లో 130 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల కల్పనపై జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా పర్యవేక్షిస్తున్నారు.

### మండలాల వారీగా ఓటర్లు..

భూపాలపల్లి మండలంలో 75,015 మంది ఓటర్లు ఉండగా చిట్యాల మండలంలో 29,811, గణపురం 31,055, మొగుళ్లపల్లి 29,368, రేగొండ 48,326, శాయంపేట 33,032, టేకుమట్ల 21,421, కాటారం 28,783, మహదేవపూర్ 23,857, పలిమెల 5,327, మహాముత్తారం 19,526, మల్హర్ మండలంలో 21,168 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,84,828 మంది మహిళలు, 1,81,845 మంది పురుషులు ఉన్నారు.

### పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై దృష్టి

తుది ఓటరు జాబితా వెల్లడి కావడంతో అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. ఆయా మండలాల్లో ప్రజలకు ఓటు వేసేందుకు సౌకర్యంగా ఉండేలా ఇంటి నుంచి కనీసం రెండు కిలోమీటర్ల పరిధిలో పోలింగ్ కేంద్రం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500లోపే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పోలింగ్ అధికారి, ఒక అడిషనల్ పోలింగ్ అధికారి, ఇద్దరి ఓపీఓలతో పాటు 20 శాతం పోలింగ్ సిబ్బందిని రిజర్వు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ర్యాంపులు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే ఈవీఎంలను పరిశీలించి స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు.

### 7,566 మంది పెరిగిన ఓటర్లు

జిల్లాలోని 11 మండలాల్లో కొత్తగా 7,566 మంది ఓటర్లు పెరిగారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 1,33,461 మంది పురుషులు, 1,34,562 మంది స్త్రీలు, ఐదుగురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలోని కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్ మండలాల్లో 48,384 మంది పురుషులు, 50,266 మంది స్త్రీలు, 11 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గతంతో పోలిస్తే 1,343 మంది పురుషులు, 3,232 మంది మహిళా ఓటర్లు పెరిగారు. మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 1,258 మంది పురుషులు, 1,725 మంది స్త్రీలు పెరిగారు.


బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

## సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

- సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం
- జడ్పీ చైర్ పర్సన్, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

తాడ్వాయి, అక్టోబర్ 4 : రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని జడ్పీ చైర్‌పర్సన్, ములుగు బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని బయ్యక్కపేట, ఎల్బాక, పడిగాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బుధవారం నాగజ్యోతి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70 ఏండ్ల పాలనలో చూడలేని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సంచలన విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. అనంతరం యువతకు ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా సామగ్రిని అందజేశారు. ఆమె వెంట సర్పంచులు గుర్రం రమ, చిన్నక్క, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు శివరాజ్, లింగయ్య, ఎల్లయ్య ఉన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి మృతి

మొగుళ్లపల్లి, అక్టోబర్ 4 : మండలకేంద్రానికి చెందిన చెక్క అంజలి(18) పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా మంగళవారం రాత్రి మృతి చెందింది. ఎస్సై శ్రీధర్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఇంటర్ పూర్తి చేసిన అంజలి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటి వద్దే ఉంటున్నది. కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో సెప్టెంబర్ 28న నొప్పి తీవ్రం కావడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. కాగా, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## లక్ష్మీ బరాజ్‌కు పెరుగుతున్న వరద

మహదేవపూర్,అక్టోబర్ 4 : మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీ బరాజ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. మంగళవారం బరాజ్ ఇన్‌ఫ్లో 1,01,530 క్యూసెక్కులుండగా, బుధవారం 1,29,850 క్యూసెక్కులకు పెరిగింది. బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నట్లు భారీ నీటి పారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు. బరాజ్ ప్రస్తుత నీటి మట్టం 2.80 మీటర్లుగా ఉందని ఆయన వెల్లడించారు.

## మహనీయులు సైనికులు

### ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, అక్టోబర్ 4 : తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశాన్ని కాపాడుతున్న మహనీయులు భారత సైనికులని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన జిల్లా భారత మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన భారత అమర జవాన్ స్మారక స్తూపాన్ని బుధవారం ఎమ్మెల్యే గండ్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అమర జవాన్ల స్మారక స్తూపం జిల్లా కేంద్రంలో నిర్మించడం ఎంతో సంతోషకరమన్నారు. తాను చైనా- ఇండియా, పాకిస్తాన్-ఇండియా బార్డర్‌లో పర్యటించానని, అక్కడ సైనికుల సేవలు మరువలేనివన్నారు. మాజీ సైనికులు కోరిక మేరకు జిల్లాకేంద్రంలో ఇండ్లు నిర్మించుకోవడా నికి తప్పకుండా భూమి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కార్యాలయానికి కూడా ఇస్తానని చెప్పారు. ఆర్మీలో చేరేందుకు యువతకు శిక్షణ తరగతులు నిర్వహిస్తే భోజన వసతులు కల్పిస్తానన్నారు. భూపాలపల్లిని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా అమర జవాన్ స్మారక స్తూపాన్ని నిర్మించాలన్నారు. ఇటీవల నల్గొండ జిల్లాకు చెందిన కల్నల్ సంతోష్‌ను గుర్తు చేస్తూ సైనికుల సేవలను కొనియాడారు. అనంతరం మాజీ సైనికుల కుటుంబ సభ్యులను, మాజీ సైనికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కల్నల్ శ్రీనివాస్, కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్ పాల్గొన్నారు.


స్మారక స్తూపాన్ని ఆవిష్కరించి, నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

### ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

– మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బేతోజు మురళీకృష్ణ

జిల్లా కేంద్రంలో అమర జవాన్ స్మారక స్తూపం నిర్మాణానికి విలువైన స్థలం కేటాయించిన ఎమ్మెల్యే గండ్రకు సైనికులమంతా రుణపడి ఉంటాం. విలువైన భూమితో పాటు స్మారక స్తూపం నిర్మాణానికి రూ.1.50 లక్షలు కేటాయించారని, 10మంది మాజీ సైనికులకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు-20, వెడల్పు-24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

**CHANGE OF NAME**
I, the under signed SIRASANI VASANTHA KUMARI W/o BERI VIREEN (New Name) previously called BERI VASANTHA KUMARI W/o BERI VIREEN (Old Name) and Residing at H.No. 9-3-1, Girmajipet, Warangal. T.S., India and Solemnly Declare.

**PLOT FOR SALE**
★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. ప్లాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565